Adda247
GET IT ON Google Play

| PAPER CODE | PAPER – I |
|---|---|
| 22111 | GENERAL STUDIES AND GENERAL ABILITIES (English and Telugu) |

**Question Booklet Number**

**Question Booklet Number**

# EO-1122

***Duration : 150 Minutes*** ***Max. Marks : 150***

## INSTRUCTIONS TO CANDIDATES

1. Before opening the seal of the Question Booklet check whether the Paper Code printed on it is matching with the Paper Code printed on the Hall Ticket with the respective session. If it is not matching, immediately bring to the notice of the invigilator and obtain the Question Booklet with correct Paper Code.
2. Please check the Question Booklet immediately on opening and ensure that it contains all the 150 multiple choice questions printed on it.
3. Carefully note the Question Booklet No.
4. Separate Optical Mark Reader (OMR) Answer Sheet is supplied to you. The OMR Answer sheet contains boxes for filling Hall Ticket Number, Question Booklet Number, Paper Code, Signature of the Candidate and Invigilator. Fill the boxes with Blue/Black ball point pen only.
5. If there is any defect in the Question Paper Booklet or OMR answer sheet, please ask the invigilator for replacement immediately.
6. Since the answer sheets are to be scanned (valued) with Optical Mark Scanner system, the candidates have to USE BALL POINT PEN (BLUE/BLACK) ONLY for darkening the circles in the OMR Sheet including bubbling the answers. Bubbling with Pencil / Ink Pen /Gel Pen is not permitted in the examination. If any mistake is done by you on the OMR sheet, it will not be replaced.
7. The Question Booklet number is printed on right corner of the cover page of the Test Booklet. Mark your Question Booklet number on side 1 of the OMR Answer Sheet by darkening the appropriate circles with Blue/Black ball point pen.

## అభ్యర్థులకు సూచనలు

1. ప్రశ్నా పత్రం యొక్క సీల్‌ను తెరిచే ముందు దాని పైన ముద్రించి ఉన్న పేపర్ కోడ్ ను మీ హాల్‌టికెట్‌లో ముద్రింపబడిన ఆ సెషన్‌కు సంబంధించిన పేపర్ కోడ్‌తో సరిపోల్చుకోండి. ఒక వేళ ఆ రెండూ ఒక దానికొకటి భిన్నంగా ఉన్నచో ఆ విషయాన్ని ఇన్విజిలేటర్ దృష్టికి వెంటనే తీసుకెళ్ళి సరైన పేపర్ కోడ్ ఉన్న ప్రశ్న పత్రాన్ని అడిగి తీసుకోండి.
2. ప్రశ్నా పత్రాన్ని తెరచిన వెంటనే అందులోని 150 ప్రశ్నలు వాటికిచ్చిన ఆప్షన్లు అన్నీ సరిగ్గా ముద్రింపబడ్డాయో లేదో జాగ్రత్తగా పరిశీలించండి.
3. క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్‌ను జాగ్రత్తగా పరిశీలించండి.
4. సమాధానాలను గుర్తించడానికి ప్రత్యేకంగా OMR సమాధాన పత్రాన్ని ఇవ్వడం జరుగుతుంది. అందులో హాల్‌టికెట్ నంబరు, క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్, పేపర్ కోడ్, అభ్యర్థి సంతకం, ఇన్విజిలేటర్ సంతకాలకు సంబంధించిన వివరాలు నింపడానికి గడులు కేటాయింపబడి ఉంటాయి. గడులను నింపటానికి నీలి/నలుపు (బ్లూ / బ్లాక్) బాల్ పాయింట్ పెన్నులను మాత్రమే ఉపయోగించాలి.
5. ప్రశ్నా పత్రంలో కానీ OMR సమాధాన పత్రంలో కానీ ఏవైనా లోపాలుంటే వాటిని మార్చవలసిందిగా వెంటనే ఇన్విజిలేటర్‌ను కోరవచ్చు.
6. సమాధాన పత్రాలను ఆప్టికల్ మార్క్ స్కానర్ పరీక్షా పద్ధతిలో మూల్యాంకనం చేస్తారు కాబట్టి దానిపైన ఉన్న వృత్తాలను (జవాబులకు సంబంధించిన వృత్తాలతో సహా) నింపటానికి బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులను మాత్రమే ఉపయోగించాలి . పెన్సిల్ లేదా ఇంకు పెన్ను లేదా జెల్ పెన్నులతో బబ్లింగ్ చేయటం పరీక్షలో అనుమతించబడదు. OMR పత్రంలో అభ్యర్థి తప్పులు రాసిన/దిద్దిన యెడల దానిని మార్చి ఇంకొకటి ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వటం జరగదు.
7. ప్రశ్నా పత్రం పై క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్ ముద్రింపబడి ఉంటుంది. ఇది ప్రశ్నా పత్రం కవర్ పేజీ పై కుడి మూలన ముద్రింపబడి ఉంటుంది. ఈ క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్‌ను మీ సమాధాన పత్రం యొక్క సైడ్– 1 లో దానికి కేటాయింపబడిన స్థలంలో బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో జాగ్రత్తగా నింపాలి.



P.T.O.



Test Prime
ALL EXAMS, ONE SUBSCRIPTION
70,000+ Mock Tests
Personalised Report Card
Unlimited Re-Attempt
600+ Exam Covered
Previous Year Papers
500% Refund
IBPS
NABARD
INDIAN RAILWAYS
ATTEMPT FREE MOCK NOW

*Example to fill up the* Question Booklet number.

*If your Question Booklet number is 102365, please fill as shown below :*

**Question Booklet No.**



If you have not darkened the Question Booklet number at side 1 of the OMR Answer Sheet your Answer Sheet will be invalidated without any further notice. If it is darkened in a way that it leads to discrepancy in determining the exact Question Booklet number, then it may lead to wrong result / rejection of the Answer Sheet and candidate himself / herself will be responsible for the same.

8. Each question is followed by 4 answer choices. Of these, you have to select one correct answer and mark it on the Answer sheet by darkening the appropriate circle for the question. If more than one circle is darkened, that answer will not be valued at all. Use Blue/Black Ball point pen to fill the circle completely. Make no other stray marks.

   e.g. : If the answer for Question No. 1 is Answer choice (2), it should be marked as follows :



9. Mark your Hall Ticket No. as given in the Hall Ticket with Blue/Black Ball point pen by darkening appropriate circles in side 1 of the OMR Answer Sheet. Incorrect/ not encoding of Hall Ticket no. will lead to invalidation of your Answer Sheet and also will lead to rejection of your candidature without any further notice.
   **Example** : If the Hall Ticket No. is 1309102001, fill as shown below :

**Hall Ticket Number**



10. Get the signature of the Invigilator affixed in the space provided in the answer sheet. Candidate should sign in the space provided in the OMR Answer Sheet.

*క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్ నింపడానికి*
*ఉదా : ఒకవేళ మీ క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్ 102365 అయితే దాన్ని కింది విధంగా నింపాలి.*

**Question Booklet No.**



OMR సమాధాన పత్రం యొక్క సైడ్–1 లో మీ క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్‌ను నింపక పోయినచో ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే మీ సమాధాన పత్రం మూల్యాంకనం నిలిపివేయబడును. ఒకవేళ దానిని సరిగ్గా గుర్తించేలా నింపక పోయినచో ఫలితం తప్పుగా వచ్చే అవకాశం లేదా మీ సమాధాన పత్రం తిరస్కరింపబడే అవకాశం వుంటుంది. దానికి అభ్యర్థే పూర్తి బాధ్యత వహించాల్సి వుంటుంది.

8. ప్రతి ప్రశ్నకు నాలుగు ఐచ్ఛికాలు ఇవ్వబడతాయి. వీటిలో ఒకదానిని సమాధానంగా ఎంచుకోవాలి. సమాధాన పత్రంలో దానికి సంబంధించిన వృత్తాన్ని నింపవలెను. ఒకటి కన్నా ఎక్కువ వృత్తాలను నింపినచో ఆ సమాధానం పరిగణింపబడదు. వృత్తాలను పూర్తిగా నింపటానికి బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులను మాత్రమే ఉపయోగించాలి. మరే విధమైన గీతలు గీయటం గాని మరకలను అంటించటం గాని చేయరాదు.

   ఉదా : 1 వ ప్రశ్నకు సమాధానం (2) అయితే దాన్ని ఈ క్రింది విధంగా నింపాలి.



9. హాల్‌టికెట్‌లో ఇవ్వబడిన హాల్‌టికెట్ నంబర్‌ను బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో OMR సమాధాన పత్రపు సైడ్–1 లో ఇవ్వబడిన సరియైన వృత్తాలలో నింపాలి. హాల్‌టికెట్ నంబర్‌ను తప్పుగా నింపటం లేదా అస్సలు నింపకపోయినచో మీ సమాధాన పత్రం మూల్యాంకనం చేయబడదు మరియు మీ అభ్యర్థిత్వం ఎటువంటి నోటీస్ ఇవ్వకుండానే తిరస్కరించబడును.
   **ఉదా** : హాల్‌టికెట్ నంబరు 1309102001 అయితే ఈ క్రింది విధంగా నింపాలి.

**Hall Ticket Number**



10. సమాధాన పత్రంలో కేటాయింపబడిన స్థలంలో ఇన్విజిలేటర్ సంతకం తీసుకోవాలి. అభ్యర్థి కూడా OMR సమాధాన పత్రంలో కేటాయించిన స్థలంలో తప్పనిసరిగా సంతకం చేయాలి.

Adda247
GET IT ON Google Play



11. Rough work should be done only in the space provided for that purpose in the Question Paper Booklet. No other loose sheet of paper will be allowed into the Examination Hall except Hall Ticket.
12. Do not mark answer choices on the Question Booklet. Violation of this will be viewed seriously.
13. In case of any discrepancy between English and Telugu Version of the questions (in Bilingual Paper), English Version of the question shall be treated as final.
14. Use of Calculators, Mathematical Tables, Log Books, Pagers, Cell Phones or any other electronic gadgets is strictly prohibited.
15. The candidate should write the Booklet number and Sign in the space provided in the Nominal Rolls while ensuring the Bio-data printed against his/ her name is correct.
16. No candidate should leave the examination hall until completion of examination time.
17. Before leaving the examination hall, the candidate should hand over the OMR Answer Sheet to the Invigilator, failing which action will be taken for malpractice.
18. Candidates are permitted to take away the Question Paper with them after completion of the exam.
19. The OMR Answer Sheet will be invalidated, if the candidate :
    i. writes the Hall Ticket No. in any other place of OMR sheet, except in the space provided for the purpose.
    ii. writes irrelevant matter, including the religious symbols, words, prayers or any communication whatsoever, in any place of the OMR answer sheet.
    iii. uses other than Blue/ Black ball point pen to darken the circles.
    iv. forgets to bubble the Question Booklet number or bubble multiple circles in a row while filling the Question Booklet No. or bubble Hall Ticket No. other than allotted to him/ her.
    v. resorts to wrong/erroneous/incomplete bubbling of circles or using ✔ or ✖ in the circles.
    vi. uses whitener on the answer sheet.
    vii. attempts any type of tampering (rubbing the circles with chalk powder/ scratching the circles with razors etc) on the OMR Answer Sheet.
    viii. adopts any method of malpractice.
20. No correspondence will be entertained in this matter by the commission, if the Answer Sheet is invalidated or his / her candidature is rejected due to the above reasons.
21. The digital copy of OMR Answer Sheets will be made available in the Commission's website after completion of the Image Scanning.

11. ప్రశ్నా పత్రంలో కేటాయించిన స్థలంలో మాత్రమే చిత్తు పని చేయవలెను. పరీక్ష గదిలోకి హాల్‌టికెట్ తప్ప మరే ఇతర విడి కాగితాలు అనుమతింపబడవు.
12. ప్రశ్నా పత్రాలలో సమాధానాలను గుర్తుపెట్టడం తీవ్రంగా పరిగణింపబడును.
13. ద్వి భాషా ప్రశ్నా పత్రము నందు ఇంగ్లీష్ వర్షన్ మరియు తెలుగు వర్షన్‌ల మధ్య ఏదైనా వ్యత్యాసం ఉంటే, ఇంగ్లీష్ వర్షన్‌లో ఉన్నదే అంతిమంగా పరిగణించబడుతుంది.
14. పరీక్ష గదిలో కాలిక్యులేటర్లు, మాథమాటికల్ టేబుల్స్, లాగ్ బుక్స్, పేజర్స్, సెల్ ఫోన్స్ లేదా ఏ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను ఉపయోగించడం నిషిద్ధం.
15. నామినల్ రోల్స్‌లో ముద్రింపబడిన తన వ్యక్తిగత వివరాలు సరియైనవని ధృవీకరించుకున్న తర్వాత అభ్యర్థి తనకివ్వబడిన ప్రశ్నాపత్రం యొక్క క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్‌ను నామినల్ రోల్‌లో దానికై కేటాయింపబడిన స్థలంలో రాసి సంతకం చెయ్యాలి.
16. పరీక్ష పూర్తయ్యే వరకు ఏ ఒక్క అభ్యర్థి కూడా పరీక్ష గదిని విడచి వెళ్ళటానికి అనుమతించబడదు.
17. పరీక్ష అనంతరం పరీక్ష గది నుండి బయటకు వెళ్ళే ముందు ప్రతి అభ్యర్థి OMR సమాధాన పత్రాన్ని ఇన్విజిలేటర్‌కు తప్పనిసరిగా అప్పగించి వెళ్ళాలి. లేనిచో అతని పై మాల్ ప్రాక్టీస్ కింద చర్యలు తీసుకోబడును.
18. పరీక్ష అనంతరం ప్రశ్నా పత్రాన్ని అభ్యర్థులు తమ వెంట తీసుకొని వెళ్ళవచ్చు.
19. ఒక అభ్యర్థి క్రింది ఏ చర్యలకు పాల్పడినను అతని సమాధాన పత్రం మూల్యాంకనం చేయబడదు.
    i. OMR సమాధాన పత్రం పై హాల్‌టికెట్ నంబరును దానికి కేటాయించిన స్థలంలో కాక ఏ ఇతర స్థలంలో రాసినను,
    ii. పరీక్షకు ఏమాత్రం సంబంధం లేని విషయం ఉదా : మత సంబంధ చిహ్నాలు, పదాలు, ప్రార్థనలు లేదా ఏ ఇతర సమాచారాన్నైనా జవాబు పత్రం పై రాసినట్లయితే,
    iii. వృత్తాలను నింపటానికి బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులను కాక ఏ ఇతర పెన్నులను ఉపయోగించినా,
    iv. క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్ లేదా హాల్‌టికెట్ నంబర్‌లను బబ్లింగ్ చేయటం మరచిపోయినను లేదా క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్‌ను నింపే సమయంలో ఒక వరసలోని ఒకటి కన్నా ఎక్కువ వృత్తాలను నింపినను. అభ్యర్థి తనకు కేటాయించిన హాల్‌టికెట్ నంబర్ కాక ఇతర హాల్‌టికెట్ నంబరును కానీ బబ్లింగ్ చేసినచో,
    v. సమాధాన పత్రం పై వృత్తాలను తప్పుగా/అసంపూర్ణంగా నింపినచో లేక ✔ లేదా ✖ వంటి గుర్తులను వృత్తాలలో గీసినచో,
    vi. సమాధాన పత్రంలో తెల్ల సిరా (వైట్నర్)ను ఉపయోగించినచో,
    vii. సమాధాన పత్రం పై వృత్తాలను చాక్ పీస్ పౌడర్‌తో రుద్దటం, బ్లేడ్‌తో గీయటం వంటి చర్యలకు పాల్పడినట్లయితే,
    viii. ఏ విధమైన మాల్ ప్రాక్టీస్ పద్ధతులను అవలంబించినను,
20. పై ఏ కారణంవల్లనైననూ అభ్యర్థుల యొక్క సమాధాన పత్రాలు మూల్యాంకనం చేయబడకపోయినా లేదా వారి అభ్యర్థిత్వం రద్దు చేయబడినా, ఈ విషయంలో కమిషన్‌తో ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరములకు అనుమతింపబడదు.
21. పరీక్షకు హాజరైన అందరి అభ్యర్థుల OMR సమాధాన పత్రాల యొక్క డిజిటల్ కాపీలు, ఇమేజ్ స్కానింగ్ అయిన తర్వాత కమీషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచబడును.

Adda247

GET IT ON Google Play



1. China held military drill around Taiwan in August 2022 after the conclusion of the visit by one of the following to Taiwan
   (1) Emmanuel Macron, President of France
   (2) Nancy Pelosi, House of Representatives Speaker, US
   (3) Antony Blinken, US Secretary of State
   (4) Kamala Harris, US Vice President

2. Who among the following developed World's most durable Hydrogen Fuel Cell in 2022 ?
   (1) Massachusetts Institute of Technology
   (2) University of Science and Technology of China
   (3) French National Centre for Scientific Research
   (4) The Hong Kong University of Science and Technology

3. Identify in which one of the following countries the Indian External Affairs Minister unveiled a bust of Mahatma Gandhi in August 2022.
   (1) Brazil (2) Chile
   (3) Paraguay (4) Kenya

4. Who was appointed as the India's new Sherpa for the G-20 in July 2022 ?
   (1) Errol D'Souza, Director IIM, Ahmedabad
   (2) Subrahmanyam Jaishankar, Minister of External Affairs, Govt. of India
   (3) Nirmala Sitharaman, Minister of Finance, Govt. of India
   (4) Amitabh Kant, Former CEO of NITI Aayog

5. The National Tribal Research Institute (NTRI) was inaugurated as a part of the Azadi Ka Amrit Mahotsav celebrations at
   (1) Jodhpur (2) Ranchi
   (3) Agartala (4) New Delhi

1. తైవాన్‌లో ఈ కింది వారిలో ఒకరి పర్యటన ముగిసిన తరువాత తైవాన్ చుట్టూ చైనా ఆగస్టు 2022 లో సైనిక కవాతును నిర్వహించింది.
   (1) ఇమాన్యూయల్ మాక్రోన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు
   (2) నాన్సీ పెలోసి, హౌస్ ఆఫ్ రిప్రెజెంటేటివ్స్ స్పీకర్, యూ.ఎస్.
   (3) ఆంటోనీ బ్లింకేన్, యూ.ఎస్. సెక్రటరీ ఆఫ్ స్టేట్
   (4) కమలా హ్యారీస్, యూ.ఎస్. ఉపాధ్యక్షురాలు

2. ఈ కింది వారిలో ఎవరు 2022లో ప్రపంచంలోనే అత్యంత మన్నికైన హైడ్రోజన్ ఫ్యూయెల్ సెల్‌ను అభివృద్ధి చేసినారు ?
   (1) మాసచ్యూసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ
   (2) చైనాలోని యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ
   (3) ఫ్రెంచ్ నేషనల్ సెంటర్ ఫర్ సైంటిఫిక్ రీసెర్చ్
   (4) ది హాంగ్ కాంగ్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ

3. ఈ క్రింద పేర్కొన్న ఏ దేశంలో ఆగస్టు 2022 లో మహాత్మా గాంధీ ప్రతిమను (విగ్రహాన్ని) భారత విదేశాంగ మంత్రి ఆవిష్కరించారు ?
   (1) బ్రెజిల్ (2) చిలీ
   (3) పారాగ్వే (4) కెన్యా

4. జులై 2022 లో G-20 కి భారతదేశ కొత్త షేర్పాగా ఎవరు నియమితులైనారు ?
   (1) ఎర్రోల్ డిసౌజ, IIM అహ్మదాబాద్ డైరెక్టర్
   (2) సుబ్రహ్మణ్యం జయశంకర్, భారత విదేశీ వ్యవహారాల మంత్రి
   (3) నిర్మలా సీతారామన్, భారత ఆర్థికశాఖ మంత్రి
   (4) అమితాబ్ కాంత్ నీతి (NITI) ఆయోగ్ మాజీ సి.ఇ.ఒ.

5. అజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా జాతీయ గిరిజన పరిశోధనా సంస్థ (NTRI) ఇక్కడ ప్రారంభించబడింది.
   (1) జోధ్‌పూర్ (2) రాంచి
   (3) అగర్తలా (4) న్యూ ఢిల్లీ

6. Which of the following were awarded as best performing banks in different categories at the Agri Infra Fund Awards, 2022 ?

   A. State Bank of India
   B. Union Bank of India
   C. Punjab National Bank
   D. Bank of India

   Select the correct answer.

   (1) A, B, C and D
   (2) A, C and D Only
   (3) A and D Only
   (4) B and C Only

7. Who among the following won the first Gold Medal for India at the Commonwealth Games (CWG) of 2022 ?

   (1) Sharat Kamal
   (2) P .V. Sindhu
   (3) Saikhom Mirabai Chanu
   (4) Vijay Kumar

8. In July 2022, 'Nilekani Centre at AI4Bharat' is established at IIT Madras. Its aim is to

   (1) develop AI powered data banks
   (2) develop AI powered cars in India
   (3) work on AI applications in health sector
   (4) build open-source language AI for Indian languages

9. As per the Memorandum of Understanding signed in May 2022, the following institution agrees to work with Telangana on the research, curriculum development and students exchange in the pharmaceutical sciences

   (1) Kings College, London
   (2) University of Bordeaux, France
   (3) Kiel University, Germany
   (4) Cornell College, New York

6. ఈ కింది వాటిలో అగ్రి ఇన్ఫ్రా ఫండ్ అవార్డ్స్ 2022 లో వివిధ విభాగాలలో ఉత్తమ పనితీరు కనబరచిన బ్యాంకులుగా ఏవి అవార్డు పొందాయి ?

   A. భారతీయ స్టేట్ బ్యాంక్
   B. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
   C. పంజాబ్ నేషనల్ బ్యాంక్
   D. బ్యాంక్ ఆఫ్ ఇండియా

   సరైన జవాబును ఎంచుకొనుము.

   (1) A, B, C మరియు D
   (2) A, C మరియు D మాత్రమే
   (3) A మరియు D మాత్రమే
   (4) B మరియు C మాత్రమే

7. కామన్ వెల్త్ గేమ్స్ (CWG) 2022 లో భారతదేశానికి మొదటి బంగారు పథకం సాధించింది ఎవరు ?

   (1) శరత్ కమల్
   (2) P.V. సింధూ
   (3) సాయికోమ్ మీరాబాయి చాను
   (4) విజయ్ కుమార్

8. ఐ.ఐ.టి. మద్రాస్ AI4 భారత్‌లో నిలేకణి కేంద్రాన్ని 'జులై 2022 లో ప్రారంభించింది. దీని లక్ష్యం.

   (1) AI ఆధారిత పవర్ డాటా బ్యాంకులను అభివృద్ధి చేయడం
   (2) భారతదేశంలో AI ఆధారిత కార్లను అభివృద్ధి చేయడం
   (3) ఆరోగ్య రంగంలో 'AI అప్లికేషన్ల పై పనిచేయడం'
   (4) భారతీయ భాషల కోసం ఓపెన్ సోర్స్ లాంగ్వేజ్ AI ని నిర్మించడం

9. మే 2022లో, కుదిరిన అవగాహనా ఒప్పందం ప్రకారం ఈ క్రింది సంస్థ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో రీసెర్చ్ కరికులం డెవలప్‌మెంట్, స్టూడెంట్స్ ఎక్స్చేంజ్ రంగాలలో తెలంగాణతో కలిసి పనిచేయడానికి ఒప్పుకున్నది.

   (1) కింగ్స్ కాలేజ్, లండన్
   (2) యూనివర్సిటీ ఆఫ్ బోర్డియాక్స్, ఫ్రాన్స్
   (3) కీల్ యూనివర్సిటీ, జర్మనీ
   (4) కార్నెల్ కాలేజ్, న్యూయార్క్

Adda247 GET IT ON Google Play



10. Consider the following in relation to the India's largest floating solar power plant :
   A. This is set up by the NTPC.
   B. It's installed capacity is 500 MW.
   C. It was inaugurated virtually by the Prime Minister of India.
   D. It was inaugurated by Union Minister for Power, New and Renewable Energy in August 2022.

   Select the correct answer.
   (1) A, B and C only
   (2) B and D only
   (3) A and C only
   (4) A and D only

11. Which of the following is considered as the rival to the US Global Positioning System ?
   (1) Gulag Navigation Satellite System of Russia
   (2) Ikagawa Navigation Satellite System of Japan
   (3) BeiDou Navigation Satellite System of China
   (4) Liebe Navigation Satellite System of German

12. Which of the following countries have agreed to re-establish Homeland Security Dialogue ?
   (1) India and England
   (2) India and US
   (3) India and Russia
   (4) India and France

13. What are the objectives of India behind developing Chabahar Port in Iran ?
   A. Providing easy trade access with Arab countries.
   B. Cutting down goods' transport costs/time for India.
   C. Providing road access to cities in Afghanistan.
   D. Developing access to Central Asian Markets.

   Select the correct answer.
   (1) A and C only
   (2) A, B and D only
   (3) B, C and D only
   (4) A, B, C and D

10. భారతదేశంలోని అతి పెద్ద ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంటుకు సంబంధించి ఈ కింది వాటిని పరిగణించండి
   A. దీనిని NTPC ఏర్పాటు చేసింది.
   B. దీని వ్యవస్థాపిత సామర్థ్యం 500 MW
   C. దీనిని వర్చువల్‌గా భారత ప్రధాని ప్రారంభించాడు
   D. దీనిని యూనియన్ మినిస్టర్ ఫర్ పవర్, న్యూ మరియు రెన్యూవబుల్ ఎనర్జీ ఆగస్టు 2022 లో ప్రారంభించాడు

   సరైన జవాబును ఎంచుకొనుము.
   (1) A, B మరియు C మాత్రమే
   (2) B మరియు D మాత్రమే
   (3) A మరియు C మాత్రమే
   (4) A మరియు D మాత్రమే

11. ఈ క్రింది వాటిలో దేనిని యూ.ఎస్. గ్లోబల్ పొజిషనింగ్ సిస్టంకు ప్రత్యర్థిగా భావిస్తున్నారు ?
   (1) రష్యా వారి గులాగ్ నావిగేషన్ శాటిలైట్ సిస్టం
   (2) జపాన్ వారి ఇకగావ నావిగేషన్ శాటిలైట్ సిస్టం
   (3) చైనా వారి బెఇడౌ నావిగేషన్ శాటిలైట్ సిస్టం
   (4) జర్మనీ వారి లిఎబే నావిగేషన్ శాటిలైట్ సిస్టం

12. ఈ క్రింది వాటిలో హోంలాండ్ సెక్యూరిటీ డైలాగ్‌ని తిరిగి స్థాపించడానికి అంగీకరించిన దేశాలు ఏవి ?
   (1) భారతదేశం, ఇంగ్లాండ్
   (2) భారతదేశం, అమెరికా
   (3) భారతదేశం, రష్యా
   (4) భారతదేశం, ఫ్రాన్స్

13. ఇరాన్‌లో చబహార్ నౌకాశ్రయాన్ని అభివృద్ధి చేయటం వెనుక భారతదేశం లక్ష్యాలు ఏవి ?
   A. అరబ్బు దేశాలతో వాణిజ్యానికి సులభ సౌలభ్యం కలిగించటం.
   B. భారతదేశానికి వస్తువుల రవాణా ఖర్చులు/సమయం తగ్గించటం.
   C. ఆఫ్ఘనిస్తాన్‌లోని నగరాలకు రోడ్డు రవాణా సౌకర్యం ఏర్పరచటం.
   D. మధ్య ఆసియా దేశాల మార్కెట్లకు సౌలభ్యతను అభివృద్ధిపరచడం.

   సరైన జవాబును ఎంచుకొనుము.
   (1) A మరియు C మాత్రమే
   (2) A, B మరియు D మాత్రమే
   (3) B, C మరియు D మాత్రమే
   (4) A, B, C మరియు D

Adda247
GET IT ON Google Play



14. The 'Digital Single Market Strategy' is associated with

(1) European Union (EU)
(2) ASEAN
(3) SAARC
(4) BRICS

15. Which of the following countries signed and later withdrawn from the Nuclear Non-Proliferation Treaty (NPT) ?

(1) USA (2) Iran
(3) North Korea (4) China

16. The drug "Favipiravir" is used on mild-to-moderate Covid-19 infected. It is produced by Glenmark in India with the brand name of

(1) FabiFlu (2) CoviFab
(3) FaviCov (4) Coronil

17. Consider the following statements about soils :

A. Lime is applied to reclaim acidic soils.
B. Gypsum is applied to reclaim saline soils.
C. Lime is applied to reclaim saline soils.
D. Gypsum is applied to reclaim acidic soils.

Select the correct answer.

(1) C and D only
(2) A and C only
(3) A and B only
(4) B and C only

18. Who developed the first Mercury Thermo meter ?

(1) Gabriel Daniel Farenheit
(2) Anders Celsius
(3) Galeleo Galilei
(4) Rene de Reaumur

14. 'డిజిటల్ సింగిల్ మార్కెట్ స్ట్రాటెజీ' అనే పదం ఈ క్రింది దానితో సంబంధం కలిగి ఉన్నది

(1) యూరోపియన్ యూనియన్ (EU)
(2) ఆసియన్ (ASEAN)
(3) సార్క్ (SAARC)
(4) బ్రిక్స్ (BRICS)

15. ఈ క్రింది వాటిలో అణ్వాయుధ వ్యాప్తి నిషేధ సంధి (NPT) పై సంతకం చేసి ఆ తరువాత దాని నుండి వైదొలగిన దేశం ఏది ?

(1) అమెరికా (2) ఇరాన్
(3) ఉత్తర కొరియా (4) చైనా

16. "ఫావిపిరవిర్" అనే మందును తేలికపాటి నుండి మితమైన కోవిడ్-19 సోకిన వారి పై ఉపయోగిస్తారు. భారతదేశంలో గ్లెన్మార్క్ దీనిని ఏ పేరుతో ఉత్పత్తి చేయుచున్నది ?

(1) ఫాబిఫ్లూ (2) కోవిఫ్యాబ్
(3) ఫావికోవ్ (4) కొరోనిల్

17. నేలలకు సంబంధించిన ఈ క్రింది వ్యాఖ్యలను పరిశీలించండి.

A. ఆమ్ల నేలలను తిరిగి పొందేందుకు సున్నంను ఉపయోగిస్తారు
B. లవణ నేలలను తిరిగి పొందేందుకు జిప్సంను ఉపయోగిస్తారు
C. లవణ నేలలను తిరిగి పొందేందుకు సున్నంను ఉపయోగిస్తారు
D. ఆమ్ల నేలలను తిరిగి పొందేందుకు జిప్సంను ఉపయోగిస్తారు

సరైన సమాధానాన్ని గుర్తించండి.

(1) C మరియు D మాత్రమే
(2) A మరియు C మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) B మరియు C మాత్రమే

18. పాదరస ఉష్ణోగ్రత మాపకాన్ని (థర్మామీటర్‌ను) మొట్టమొదట రూపొందించినది ఎవరు ?

(1) గాబ్రియల్ డేనియల్ ఫారెన్‌హీట్
(2) అండర్స్ సెల్సియస్
(3) గెలీలియో గెలీలీ
(4) రెనే డీ రీమర్

19. The World Wide Web was first established at
   (1) Bell labs, USA
   (2) European Organisation for Nuclear Research (CERN), Switzerland
   (3) Naval Research Laboratory, USA
   (4) Rutherford Appleton Lab, UK

20. When sunlight passes through the atmosphere of the earth, the rays are scattered by the tiny particles of dust, pollen, soot and others present there. However, the sky appears blue in the mid-day because
   (1) blue light is reflected most
   (2) blue light is scattered most
   (3) blue light is absorbed most
   (4) all reflected rays combine eventually to form blue light

21. With regard to ores and metals, consider the following statements :
   A. Silver chloride is called rock salt.
   B. The chemical formula of haematite ore is $Fe_2O_3$.
   C. All ores are minerals but all minerals need not be ores.
   D. Aluminium metal is usually extracted from bauxite ore.

   Select the correct answer.
   (1) A and D only
   (2) B and C only
   (3) B, C and D only
   (4) A, B, C and D

22. Which Carbon isotope is used in dating ancient objects ?
   (1) Carbon-11 (2) Carbon-12
   (3) Carbon-14 (4) Carbon-15

19. వరల్డ్ వైడ్ వెబ్ మొదట ఇక్కడ స్థాపించబడింది.
   (1) బెల్ ల్యాబ్స్ USA
   (2) యూరోపియన్ ఆర్గనైజేషన్ ఫర్ న్యూక్లియర్ రీసెర్చ్ (CERN), స్విట్జర్లాండ్
   (3) నావెల్ రీసెర్చ్ లాబొరేటరీ, USA
   (4) రూథర్‌ఫోర్డ్ యాప్లెటన్ ల్యాబ్, UK

20. సూర్యకాంతి వాతావరణం ద్వారా భూమి మీదకి ప్రయాణిస్తున్నప్పుడు, ఆ కిరణాలు అక్కడ ఉన్న దుమ్ము, పుప్పొడి, మసి (బూడిద) మరియు ఇతర సూక్ష్మకణాల చేత పరిక్షేపణం చెందుతాయి. అయినప్పటికీ, మిట్ట మధ్యాహ్నం ఆకాశం నీలి రంగులో కనబడుతుంది. ఎందుకంటే
   (1) నీలి రంగు కాంతి అన్నింటికంటే ఎక్కువగా పరావర్తనం చెందుతుంది
   (2) నీలి రంగు కాంతి అన్నింటికంటే ఎక్కువగా పరిక్షేపణము చెందుతుంది
   (3) నీలి రంగు కాంతి అన్నింటికంటే ఎక్కువగా శోషణం చెందుతుంది
   (4) పరావర్తనం చెందిన కిరణాలన్నీ కలిసి చివరకు నీలి రంగు కాంతిని ఏర్పరుస్తాయి

21. ధాతువులు మరియు లోహాలకు సంబంధించి, క్రింది వ్యాఖ్యలను పరిశీలించండి.
   A. సిల్వర్ క్లోరైడ్‌ను రాతి ఉప్పు అంటారు.
   B. హెమటైట్ ధాతువు యొక్క రసాయనిక సంకేతం $Fe_2O_3$.
   C. ధాతువులు అన్నీ ఖనిజాలే కానీ ఖనిజాలన్నీ ధాతువులు కానవసరంలేదు.
   D. అల్యూమినియంను సాధారణంగా బాక్సైట్ ఓర్ నుండి సంగ్రహిస్తారు.

   సరియైన సమాధానాన్ని ఎంపిక చేసుకోండి.
   (1) A మరియు D మాత్రమే
   (2) B మరియు C మాత్రమే
   (3) B, C మరియు D మాత్రమే
   (4) A, B , C మరియు D

22. పురాతన వస్తువుల కాల నిర్ణయం చేయడానికి ఉపయోగించే కార్బన్ ఐసోటోప్ ఏది ?
   (1) కర్బనం-11 (2) కర్బనం-12
   (3) కర్బనం-14 (4) కర్బనం-15

Adda247 GET IT ON Google Play



23. The important role of larynx in human body is

(1) helping to view objects

(2) helping to produce sounds

(3) helping to listen sounds

(4) helping to digest food

24. The principle involved in the design and working of hydraulic jacks is

(1) Archimedes' principle

(2) Bernoulli's principle

(3) Pascal principle

(4) Torricelli principle

25. Match the following as on 1st December, 2022 :

| Ministry | Union Minister in-charge |
|---|---|
| A. Atomic Energy | 1. Shri Prahlad Joshi |
| B. Coal | 2. Shri Hardeep Singh Puri |
| C. New and Renewable Energy | 3. Shri Ramachandra Prasad Singh |
| D. Petroleum and Natural Gas | 4. Shri Rajkumar Singh |
| | 5. Shri Narendra Modi |

Choose the correct answer.

(1) A-3 ; B-2 ; C-1 ; D-4

(2) A-5 ; B-1 ; C-4 ; D-2

(3) A-1 ; B-2 ; C-3 ; D-4

(4) A-2 ; B-1 ; C-3 ; D-5

23. మానవ శరీరంలోని స్వరపేటిక (ల్యారింక్స్) ప్రధాన పాత్ర

(1) వస్తువులను చూడటానికి సహాయం చేస్తుంది

(2) ధ్వనులను ఉత్పత్తి చేయడంలో సహాయం చేస్తుంది

(3) ధ్వనులను వినడానికి సహాయం చేస్తుంది

(4) ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది

24. హైడ్రాలిక్ జాక్‌ల నిర్మాణం మరియు పనిచేయు విధానంలో ఇమిడియున్న సూత్రం

(1) ఆర్కిమిడీస్ సూత్రం

(2) బెర్నౌలీ సూత్రం

(3) పాస్కల్ సూత్రం

(4) టోరిసెల్లి సూత్రం

25. 1 డిసెంబర్, 2022 నాటికి కింది వాటిని జతపరచండి.

| మంత్రిత్వ శాఖ | కేంద్ర మంత్రి ఇన్‌చార్జి |
|---|---|
| A. అణుశక్తి (అటామిక్ ఎనర్జీ) | 1. శ్రీ ప్రహ్లాద్ జోషి |
| B. బొగ్గు | 2. శ్రీ హర్‌దీప్ సింగ్ పురి |
| C. నవీన, పునర్నవీకరణ శక్తి (న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ) | 3. శ్రీ రామచంద్ర ప్రసాద్ సింగ్ |
| D. పెట్రోలియం, సహజ వాయువు | 4. శ్రీ రాజ్‌కుమార్ సింగ్ |
| | 5. శ్రీ నరేంద్ర మోదీ |

సరైన జవాబును ఎంచుకోండి.

(1) A-3 ; B-2 ; C-1 ; D-4

(2) A-5 ; B-1 ; C-4 ; D-2

(3) A-1 ; B-2 ; C-3 ; D-4

(4) A-2 ; B-1 ; C-3 ; D-5

Adda247 GET IT ON Google Play



26. Consider the following pairs.

| Name | | Launch Vehicle |
|---|---|---|
| A. Rakesh Sharma | – | Soyuz-T11 |
| B. Kalpana Chawla | – | Columbia |
| C. Sunita Williams | – | Challenger |
| D. Sirisha Bandla | – | Virgin Galactic |

Choose the correct answer.

(1) B only
(2) A, B and D only
(3) A, C and D only
(4) A, B, C and D

27. Match the following :

| | |
|---|---|
| A. Dendrochronology | 1. Mitochondria |
| B. Power house of the cell | 2. Glyoxysomes |
| C. Conversion of fats to carbohydrates | 3. Age of the rock |
| D. Radio carbon dating | 4. Age of the tree |
| | 5. Epidermal development |

Select the correct answer.

(1) A-4 ; B-1 ; C-2 ; D-3
(2) A-5 ; B-1 ; C-2 ; D-3
(3) A-4 ; B-2 ; C-1 ; D-3
(4) A-3 ; B-2 ; C-1 ; D-4

28. Which one of the following phytohormones is responsible for ripening of fruits ?

(1) Auxins
(2) Gibberellins
(3) Cytokinins
(4) Ethylene

26. కింది జతలను పరిగణించండి.

| పేరు | | లాంచ్ వెహికల్ |
|---|---|---|
| A. రాకేష్ శర్మ | – | సోయుజ్-T11 |
| B. కల్పనా చావ్లా | – | కొలంబియా |
| C. సునీతా విలియమ్స్ | – | ఛాలెంజర్ |
| D. శిరీష బండ్ల | – | వర్జిన్ గెలాక్టిక్ |

సరైన జవాబును ఎంచుకోండి.

(1) B మాత్రమే
(2) A, B మరియు D మాత్రమే
(3) A, C మరియు D మాత్రమే
(4) A, B, C మరియు D

27. కింది వాటిని జతపరచండి.

| | |
|---|---|
| A. డెండ్రోక్రోనాలజీ | 1. మైటోకాండ్రియా |
| B. కణశక్తి బండాగారం (పవర్‌హౌస్ ఆఫ్ ది సెల్) | 2. గ్లైఆక్సీసోమ్స్ |
| C. కొవ్వు ఆమ్లాలను కార్బోహైడ్రేట్లుగా మార్చడం | 3. శిలల వయస్సు |
| D. రేడియో కార్బన్ డేటింగ్ | 4. వృక్షాల వయస్సు |
| | 5. కణ కవచ పెరుగుదల |

సరియైన జవాబును ఎంచుకోండి.

(1) A-4 ; B-1 ; C-2 ; D-3
(2) A-5 ; B-1 ; C-2 ; D-3
(3) A-4 ; B-2 ; C-1 ; D-3
(4) A-3 ; B-2 ; C-1 ; D-4

28. ఈ క్రింది వాటిలో ఏ ఫైటోహార్మోన్స్ పండ్లను పక్వానికి గురి చేస్తుంది ?

(1) ఆక్సిన్స్
(2) జిబ్బరెల్లిన్స్
(3) సైటోకైనిన్స్
(4) ఎథిలిన్

Adda247 GET IT ON Google Play



29. Match the following :

| | | | |
|---|---|---|---|
| A. | Tuberous root | 1. | Avicennia |
| B. | Respiratory root | 2. | Potato |
| C. | Stem tuber | 3. | Ginger |
| D. | Rhizome | 4. | Carrot |
| | | 5. | Corm |

Select the correct answer.

(1) A-5 ; B-1 ; C-2 ; D-4
(2) A-4 ; B-1 ; C-2 ; D-3
(3) A-5 ; B-3 ; C-2 ; D-4
(4) A-1 ; B-2 ; C-3 ; D-4

30. The DRDO has successfully conducted the second flight test of the New Generation Akash (Akash-NG) Missile in July 2021. The Akash-NG Missile is a

(1) Sea to surface missile
(2) Sea to air missile
(3) Surface to air missile
(4) Surface to surface missile

31. Which of the following legislations in India led to the establishment of State Pollution Control Boards (SPCBs) ?

(1) Disaster Management Act, 2005
(2) Environmental (Protection) Act, 1986
(3) Water (Prevention and Control of Pollution) Act, 1974
(4) Air (Prevention and Control of Pollution) Act, 1981

32. Which of the following states accounts for largest mangroves in India in 2021 ?

(1) Karnataka
(2) West Bengal
(3) Odisha
(4) Gujarat

29. కింది వాటిని జతపర్చండి.

| | | | |
|---|---|---|---|
| A. | దుంప వేర్లు | 1. | అవిసెన్నియా |
| B. | శ్వాస వేర్లు | 2. | బంగాళదుంప |
| C. | దుంప కాండం | 3. | అల్లం |
| D. | రైజోమ్ | 4. | క్యారెట్ |
| | | 5. | కంద |

సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

(1) A-5 ; B-1 ; C-2 ; D-4
(2) A-4 ; B-1 ; C-2 ; D-3
(3) A-5 ; B-3 ; C-2 ; D-4
(4) A-1 ; B-2 ; C-3 ; D-4

30. DRDO జులై 2021 లో ఒక కొత్త తరం ఆకాష్ (Akash-NG) క్షిపణి రెండవ వైమానిక పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఈ Akash-NG క్షిపణి ఒక

(1) సముద్రం నుండి భూమి పైకి ఎగిరే క్షిపణి
(2) సముద్రం నుండి ఆకాశంలోకి ఎగిరే క్షిపణి
(3) భూతలం నుండి ఆకాశంలోని ఎగిరే క్షిపణి
(4) భూతలం నుండి భూతలంలోనే ఎగిరే క్షిపణి

31. ఈ క్రింది వాటిలో ఏ భారత చట్టం రాష్ట్రాలలో కాలుష్య నియంత్రణ బోర్డుల (SPCB) స్థాపనకు దారితీసింది ?

(1) విపత్తు నిర్వహణ చట్టం, 2005
(2) పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986
(3) జల (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం, 1974
(4) గాలి (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం, 1981

32. ఈ క్రింది వాటిలో 2021 లో అత్యధిక మడ అడవులు ఉన్న రాష్ట్రం ఏది ?

(1) కర్ణాటక
(2) పశ్చిమ బెంగాల్
(3) ఒడిషా
(4) గుజరాత్

Adda247
GET IT ON Google Play



33. Which of the following types of natural disaster account for the most between 2000 to 2019 in the world ?

(1) Storms
(2) Landslides
(3) Earthquakes
(4) Floods

34. The 'Sendai Framework' is related to

(1) Climate change
(2) Carbon emissions
(3) Disaster risk reduction
(4) Human security

35. In terms of per capita $CO_2$ emissions data of 2020, which of the following countries occupy first two positions in the world ?

A. United States
B. Australia
C. China
D. Saudi Arabia

Select the correct answer.

(1) A and C respectively
(2) B and C respectively
(3) C and A respectively
(4) D and B respectively

36. According to the World Air Quality Report, 2021, which of the following cities of India rank as first to fourth most polluted cities respectively ?

A. Bhiwadi
B. Delhi
C. Jaunpur
D. Ghaziabad

Select the correct answer.

(1) A, D, B, C
(2) A, B, D, C
(3) B, D, A, C
(4) B, A, C, D

33. ఈ క్రింది వాటిలో 2000 నుండి 2019 మధ్య ప్రపంచంలో అత్యధికంగా సంభవించిన ప్రకృతి విపత్తు ఏది ?

(1) తుఫానులు
(2) కొండచరియలు విరిగిపడటం
(3) భూకంపాలు
(4) వరదలు

34. 'సెండాయ్ ఫ్రేంవర్క్' దీనికి సంబంధించినది

(1) వాతావరణ మార్పు
(2) కర్బన ఉద్గారములు
(3) విపత్తు ప్రమాదాలను తగ్గించడం
(4) మానవ భద్రత

35. 2020 తలసరి $CO_2$ ఉద్గారాల వెలువరింపు గణాంకాల ప్రకారం ఈ క్రింది వాటిలో ఏ దేశాలు మొదటి, రెండవ స్థానాలను ఆక్రమించాయి ?

A. యునైటెడ్ స్టేట్స్
B. ఆస్ట్రేలియా
C. చైనా
D. సౌదీ అరేబియా

సరైన జవాబును ఎంచుకొనుము.

(1) వరుసగా A మరియు C
(2) వరుసగా B మరియు C
(3) వరుసగా C మరియు A
(4) వరుసగా D మరియు B

36. వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్టు 2021 ప్రకారం భారతదేశపు ఈ క్రింది ఏ కలుషిత నగరాలు వరుసగా మొదటి నాలుగు స్థానాలలో కలవు ?

A. భివాడి
B. ఢిల్లీ
C. జాన్‌పూర్
D. ఘజియాబాద్

సరైన జవాబును ఎంచుకొనుము.

(1) A, D, B, C
(2) A, B, D, C
(3) B, D, A, C
(4) B, A, C, D

Adda247

Adda247
GET IT ON Google Play



37. Which of the following has become the first Green SEZ of India ?

(1) Kandla SEZ
(2) Falta SEZ
(3) Chennai SEZ
(4) Visakhapatnam SEZ

38. Under the scheme of Pradhan Mantri Mudra Yojana (PMMY), Micro Units Development and Refinance Agency Limited (MUDRA) created products. Which one of the following is NOT one of them ?

(1) Uday (2) Tarun
(3) Shishu (4) Kishore

39. Which one of the following is the nodal implementation agency of the Pradhan Mantri Grameen Sadak Yojana (PMGSY) ?

(1) National Institute of Rural Development (NIRD)
(2) National Rural Infrastructure Development Agency (NRIDA)
(3) National Trust
(4) NITI Aayog

40. Match the following agriculture and allied sectors' produce with their respective revolutions in India.

| Agriculture and Allied Sectors' Products | Revolutions |
|---|---|
| A. Rice and wheat | 1. Blue revolution |
| B. Oil seeds | 2. Green revolution |
| C. Aquaculture and fisheries | 3. Golden revolution |
| | 4. Yellow revolution |

Choose the correct answer.

(1) A-2 ; B-4 ; C-1
(2) A-3 ; B-4 ; C-2
(3) A-2 ; B-3 ; C-1
(4) A-4 ; B-3 ; C-1

37. ఈ క్రింది వాటిలో ఏది భారతదేశపు మొదటి గ్రీన్ సెజ్ (SEZ) గా మారింది ?

(1) కాండ్లా సెజ్
(2) ఫాల్టా సెజ్
(3) చెన్నై సెజ్
(4) విశాఖపట్నం సెజ్

38. ప్రధాన మంత్రి ముద్రా యోజన (PMMY) పథకంలో మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ అండ్ రీఫైనాన్స్ ఏజెన్సీ లిమిటెడ్ (MUDRA) ఉత్పత్తులను సృష్టించింది. ఈ క్రింది వాటిలో ఏది MUDRA సృష్టించిన ఉత్పత్తి కాదు ?

(1) ఉదయ్ (2) తరుణ్
(3) శిశు (4) కిశోర్

39. ఈ క్రింది వాటిలో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన (PMGSY) ను అమలుపరిచే నోడల్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ ఏది ?

(1) జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ (NIRD)
(2) జాతీయ గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (NRIDA)
(3) నేషనల్ ట్రస్ట్
(4) నీతి (NITI) ఆయోగ్

40. భారతదేశంలోని ఈ క్రింది వ్యవసాయ మరియు అనుబంధ రంగ ఉత్పత్తులను వాటి సంబంధిత విప్లవాలతో జతపరచండి.

| వ్యవసాయ మరియు అనుబంధ రంగ ఉత్పత్తులు | విప్లవాలు |
|---|---|
| A. వరి మరియు గోధుమ | 1. నీలి విప్లవం |
| B. నూనె గింజలు | 2. హరిత విప్లవం |
| C. ఆక్వాకల్చర్ మరియు చేపల పెంపకం | 3. స్వర్ణ విప్లవం |
| | 4. పసుపు పచ్చ విప్లవం |

సరైన జవాబును ఎంపిక చేయండి :

(1) A-2 ; B-4 ; C-1
(2) A-3 ; B-4 ; C-2
(3) A-2 ; B-3 ; C-1
(4) A-4 ; B-3 ; C-1

Adda247 | GET IT ON Google Play



41. Which of the following is NOT the Scheme/ Programme introduced by the Government of India for the promotion of MSMEs ?
(1) Credit Linked Capital Subsidy (CLCS) Scheme
(2) Prime Minister's Employment Generation Programme (PMEGP)
(3) A Scheme for Promotion of Innovation, Rural Industries and Entrepreneurship (ASPIRE)
(4) Bharat Nirman Programme (BNP)

42. Education is typically cited as an example of one of the following goods
(1) Private goods
(2) Mixed goods
(3) Merit goods
(4) Common goods

43. Which one of the following is NOT required for the economic development ?
(1) Research and development
(2) Over-population
(3) Latest technology and skills
(4) Capital formation

44. Non-development expenditure of the Government of India involves one of the following :
(1) Education and health
(2) Industry
(3) Interest payments
(4) Irrigation

45. The Horticulture University which was established in Telangana in 2014 was named after
(1) Kaloji Narayana Rao
(2) Konda Laxman Bapuji
(3) P.V. Narasimha Rao
(4) C.H. Hanumantha Rao

41. ఈ క్రింది వాటిలో ఏది MSMEల పురోగతి కొరకు భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం కాదు ?
(1) క్రెడిట్ లింకుడ్ క్యాపిటల్ సబ్సిడి (CLCS) పథకం
(2) ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (PMEGP)
(3) ఎ స్కీమ్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇన్నోవేషన్, రూరల్ ఇండస్ట్రీస్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ASPIRE)
(4) భారత్ నిర్మాణ్ ప్రోగ్రామ్ (BNP)

42. సాధారణంగా ఈ క్రింది వస్తువులలో ఒకదానికి ఉదాహరణంగా విద్యను పేర్కొంటారు.
(1) ప్రైవేట్ వస్తువులు
(2) మిశ్రమ వస్తువులు
(3) మెరిట్/యోగ్యమైన వస్తువులు
(4) సాధారణ వస్తువులు

43. ఆర్థికాభివృద్ధి జరగడానికి ఈ కింది వాటిలో ఏది అవసరం <u>లేదు</u> ?
(1) పరిశోధన మరియు అభివృద్ధి
(2) అధిక జనాభా
(3) తాజా సాంకేతికత మరియు నైపుణ్యం
(4) మూలధన కల్పన

44. ఈ క్రింది వాటిలో ఏది భారత ప్రభుత్వపు అభివృద్ధేతర వ్యయంలో ఒక భాగం.
(1) విద్య, ఆరోగ్యం
(2) పరిశ్రమ
(3) వడ్డీ చెల్లింపులు
(4) నీటి పారుదల

45. 2014 లో తెలంగాణలో స్థాపించబడిన హార్టికల్చర్ విశ్వవిద్యాలయానికి ఎవరి పేరు పెట్టారు ?
(1) కాళోజీ నారాయణ రావ్
(2) కొండా లక్ష్మణ్ బాపూజీ
(3) P.V. నరసింహా రావ్
(4) C.H. హనుమంత రావు

Adda247 GET IT ON Google Play



46. Arrange in chronological order of the following 'ease of doing business' ranks of Telangana state in 2015, 2016, 2017 and 2019 respectively.

A. First rank
B. Second rank
C. Third rank
D. Thirteenth rank

Choose the correct order.

(1) C, B, A, D
(2) D, C, A, B
(3) C, A, D, B
(4) D, A, B, C

47. In which district of Telangana, third highest number of electrical connections were provided as of 2020-21 ?

(1) Rangareddy
(2) Nizamabad
(3) Nalgonda
(4) Medchal-Malkajgiri

48. As per the 2011 census, which of the following states recorded highest and lowest sex-ratios of population ?

(1) Tamil Nadu and Chhattisgarh respectively
(2) Kerala and Uttar Pradesh respectively
(3) Kerala and Bihar respectively
(4) Kerala and Haryana respectively

49. Which one of the following Himalayan peaks does NOT fall under India ?

(1) Kanchenjunga
(2) Annapurna
(3) Nanda Devi
(4) Namcha Barwa

46. 2015, 2016, 2017 మరియు 2019 వ సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం సాధించిన 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ర్యాంకులను కాలక్రమానుసారంగా అమర్చండి.

A. మొదటి ర్యాంకు
B. రెండవ ర్యాంకు
C. మూడవ ర్యాంకు
D. పదమూడవ ర్యాంకు

సరైన క్రమాన్ని ఎంపికచేయండి.

(1) C, B, A, D
(2) D, C, A, B
(3) C, A, D, B
(4) D, A, B, C

47. విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి 2020-21 నాటికి తెలంగాణలోని ఏ జిల్లా అత్యధిక విద్యుత్ కనెక్షన్లు అందించడంలో 3 వ స్థానంలో ఉంది ?

(1) రంగారెడ్డి
(2) నిజామాబాద్
(3) నల్గొండ
(4) మేడ్చల్ – మల్కాజ్‌గిరి

48. ఈ క్రింది వాటిలో 2011 జనాభా గణాంకాల ప్రకారం అత్యధిక, అతి తక్కువ లింగ నిష్పత్తులు నమోదు చేసిన రాష్ట్రాలు ఏవి ?

(1) వరుసగా తమిళనాడు, ఛత్తీస్‌ఘడ్
(2) వరుసగా కేరళ, ఉత్తర్ ప్రదేశ్
(3) వరుసగా కేరళ, బీహార్
(4) వరుసగా కేరళ, హర్యానా

49. ఈ క్రింది వాటిలోని ఏ హిమాలయ శిఖరం భారత భూ భాగ పరిధిలోనికి రాదు ?

(1) కంచన్‌జంగా
(2) అన్నపూర్ణ
(3) నందా దేవి
(4) నమ్చ బార్వ

Adda247 GET IT ON Google Play



50. The northern plains of India have been formed by the interplay of the following three major river systems.
(1) Indus, Chenab and Beas
(2) Sutlej, Narmada and Mahanadi
(3) Jhelum, Ganga and Mahanadi
(4) Indus, Ganga and Brahmaputra

51. Consider the following in relation to the Deccan Plateau.
A. It is rectangular in land mass.
B. It lies to the south of the river Narmada.
C. The Satpura range flanks its broad base in the north of this plateau.

Select the correct answer.
(1) A and B only
(2) A and C only
(3) B and C only
(4) A, B and C

52. Which of the following districts constitute the northern boundary of Nizamabad district of Telangana ?
(1) Kamareddy
(2) Rajanna Sircilla
(3) Nirmal
(4) Jagtial

53. Which of the following districts of Telangana has the lowest literacy rate as per the 2011 census ?
(1) Jogulamba Gadwal
(2) Narayanpet
(3) Mulugu
(4) Adilabad

50. భారతదేశ ఉత్తర మైదానాలు ఈ క్రింది మూడు ప్రధాన నదీ వ్యవస్థల పరస్పర చర్యల ద్వారా ఏర్పడ్డాయి.
(1) సింధూ, చినాబ్, బియాస్
(2) సట్లెజ్, నర్మదా, మహానది
(3) జీలం, గంగా, మహానది
(4) సింధూ, గంగా, బ్రహ్మపుత్ర

51. దక్కను పీఠభూమికి సంబంధించి ఈ క్రింది వాటిని గ్రహించుము.
A. దీని భూభాగం దీర్ఘ చతురస్రాకారంలో ఉంటుంది.
B. ఇది నర్మదా నదికి దక్షిణాన ఉన్నది.
C. దీని ఉత్తరాన సత్పుర శ్రేణి విశాలమైన స్థావరాన్ని ఆవరించింది.

సరైన జవాబును ఎంచుకొనుము.
(1) A మరియు B మాత్రమే
(2) A మరియు C మాత్రమే
(3) B మరియు C మాత్రమే
(4) A, B మరియు C

52. కింది వాటిలో ఏ జిల్లా తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా ఉత్తర సరిహద్దుగా ఉంది ?
(1) కామారెడ్డి
(2) రాజన్న సిరిసిల్ల
(3) నిర్మల్
(4) జగిత్యాల

53. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలోని ఈ క్రింది ఏ జిల్లా అతి తక్కువ అక్షరాస్యత శాతాన్ని కలిగి ఉన్నది ?
(1) జోగులాంబ గద్వాల్
(2) నారాయణపేట
(3) ములుగు
(4) ఆదిలాబాద్

54. Match the following nuclear power plants with their States.

| Plant | State |
|---|---|
| A. Tarapur Atomic Power Station | 1. Uttar Pradesh |
| B. Kaiga Atomic Power Station | 2. Gujarat |
| C. Narora Atomic Power Station | 3. Maharashtra |
| D. Kakrapar Atomic Power Station | 4. Rajasthan |
| | 5. Karnataka |

Select the correct answer.

(1) A-2 ; B-4 ; C-1 ; D-5

(2) A-3 ; B-5 ; C-1 ; D-2

(3) A-4 ; B-1 ; C-5 ; D-2

(4) A-5 ; B-3 ; C-2 ; D-4

55. Which one of the following rivers is also known by the name of Dihang in Arunachal Pradesh ?

(1) Lohit

(2) Brahmaputra

(3) Subansiri

(4) Teesta

56. Arrange the following cities in descending order based on their population as per the 2011 census.

A. Hyderabad

B. Bengaluru

C. Chennai

D. Delhi

Choose the correct answer.

(1) D, C, B, A
(2) D, A, C, B
(3) A, D, B, C
(4) D, B, A, C

54. ఈ క్రింది అణు విద్యుత్ ప్లాంట్లను అవి ఉన్న రాష్ట్రాలతో జతపరచుము.

| ప్లాంటు | రాష్ట్రం |
|---|---|
| A. తారాపూర్ అణు విద్యుత్ కేంద్రం (అటామిక్ పవర్‌స్టేషన్) | 1. ఉత్తర ప్రదేశ్ |
| B. కైగా అణు విద్యుత్ కేంద్రం (అటామిక్ పవర్‌స్టేషన్) | 2. గుజరాత్ |
| C. నరోరా అణువిద్యుత్ కేంద్రం (అటామిక్ పవర్ స్టేషన్) | 3. మహారాష్ట్ర |
| D. కక్రాపార్ అణు విద్యుత్ కేంద్రం (అటామిక్ పవర్ స్టేషన్) | 4. రాజస్థాన్ |
| | 5. కర్ణాటక |

సరైన జవాబును ఎంచుకొనుము.

(1) A-2 ; B-4 ; C-1 ; D-5

(2) A-3 ; B-5 ; C-1 ; D-2

(3) A-4 ; B-1 ; C-5 ; D-2

(4) A-5 ; B-3 ; C-2 ; D-4

55. కింది వాటిలో ఏ నదిని అరుణాచల్ ప్రదేశ్‌లో దిహాంగ్ అని పిలుస్తారు ?

(1) లోహిత్

(2) బ్రహ్మపుత్ర

(3) సుబన్‌సిరి

(4) తీస్తా

56. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది నగరాలను వాటి జనాభా ఆధారంగా అవరోహణ క్రమంలో అమర్చండి.

A. హైదరాబాద్

B. బెంగళూరు

C. చెన్నై

D. ఢిల్లీ

సరైన జవాబుని ఎంచుకోండి.

(1) D, C, B, A
(2) D, A, C, B
(3) A, D, B, C
(4) D, B, A, C





Adda247

Adda247

GET IT ON Google Play



57. Which of the following types of the soil account for the most in Telangana ?

(1) Red soil

(2) Black soil

(3) Alluvial

(4) Rocks and boulders

58. The minimum age prescribed to become member of Rajya Sabha as per the Article 84 of the Constitution of India

(1) Not less than 25 years

(2) Not less than 28 years

(3) Not less than 30 years

(4) Not less than 35 years

59. A Judicial Writ issued as a command to an inferior court or ordering a person to perform a public or statutory duty is known as

(1) An order of Habeas Corpus

(2) An order of Mandamus

(3) An order of Certiorari

(4) An order of Quo Warranto

60. Which Article of the Constitution provides for free and compulsory education for all children until they complete the age of fourteen years ?

(1) Article 42

(2) Article 43

(3) Article 44

(4) Article 45

57. ఈ క్రింది ఏ రకమైన నేల తెలంగాణలో అత్యధిక ప్రాంతాన్ని ఆక్రమించుకొన్నది ?

(1) ఎఱ్ఱ మట్టి

(2) నల్ల మట్టి

(3) అల్లూవియల్

(4) రాళ్లు మరియు బండలు

58. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 84 ప్రకారం రాజ్యసభ సభ్యుడు కావడానికి నిర్దేశించబడిన కనీస వయస్సు.

(1) 25 సంవత్సరాల కంటే తక్కువ కాకుండా

(2) 28 సంవత్సరాల కంటే తక్కువ కాకుండా

(3) 30 సంవత్సరాల కంటే తక్కువ కాకుండా

(4) 35 సంవత్సరాల కంటే తక్కువ కాకుండా

59. కింది స్థాయి న్యాయస్థానానికి ఆదేశంగా జారీ చేయబడే న్యాయపరమైన రిట్ లేదా ఒక వ్యక్తిని పబ్లిక్ లేదా చట్టబద్ధమైన విధిని నిర్వర్తించమని ఆదేశించడాన్ని ఇలా అంటారు.

(1) హెబియస్ కార్పస్ ఆర్డర్

(2) మాండమస్ ఆర్డర్

(3) సర్షియొరరీ ఆర్డర్

(4) కో వారంటో ఆర్డర్

60. రాజ్యాంగంలోని ఏ ప్రకరణ పిల్లలందరికీ పద్నాలుగు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించాలని తెలియజేస్తుంది ?

(1) ఆర్టికల్ 42

(2) ఆర్టికల్ 43

(3) ఆర్టికల్ 44

(4) ఆర్టికల్ 45

Adda247 GET IT ON Google Play



61. The basic feature of secularism as envisaged in the Preamble to the Constitution means :

A. The State may declare and have its own religion.

B. The State will not have its own religion.

C. All religions are entitled to freedom of conscience and right to profess, practice and propagate religion of their choice.

Choose the correct answer.

(1) A and B only
(2) B and C only
(3) A and C only
(4) A, B and C

62. Which one of the following is NOT included as Fundamental Duty ?

(1) To abide by the Constitution and respect for its ideals and institutions
(2) To uphold and protect the sovereignty, unity and integrity of India
(3) To ensure rule of law in the country
